# ఎంకిపాటలు

నండూరి సుబ్బారావు



# ఎంకి పాటలు

నండూరి సుబ్బారావు

ముద్దుల నా యెంకి :-
గుండె గొంతుక లోన కొట్లాడుతాదీ
కూకుండ నిదురా కూసింత సేపు !

. . . . . . . . . . . . . . . . . . . . . .

నా కాసి సూస్తాది నవ్వు నవ్వేస్తాది,
యెల్లి మాటాడి స్తేయిసిరి కొడతాది
గుండె గొంతుక లోన కొట్లాడుతాదీ॥

. . . . . . . . . . . . . . . . . . . . . .

కన్ను గిలికిస్తాది నన్ను బులిపిస్తాది,
దగ్గరగ కూకుంటే అగ్గి సూస్తాదీ !
గుండె గొంతుక లోన కొట్లాడుతాదీ ॥

. . . . . . . . . . . . . . . . . . . . . .

యీడుండ మంటాది యిలు దూరిపోతాది,

యిసిగించి యీసిడించి వుసురోసుకుందీ !

గుండె గొంతుక లోన కొట్లాడుతాదీ ॥

. . . . . . . . . . . . . . . . . . . . . .

మందో మాకో యెట్టి మరిగించినాదీ,
వల్లకుందామంటే పాణమాగదురా !
గుండె గొంతుక లోన కొట్లాడుతాదీ ॥

## వానలచ్చిఁు

జాము రేతిరి యేళ జడుపు గిడుపూ మాని
పెట్టు పుట్టా దాటీ సేనులో నేనుంటె

మెల్లంగా వస్తాది నాయెంకీ!
సల్లంగా వస్తాదీ నాయెంకీ !

పచ్చని సేలోకి పండుయెన్నెల్లోన
నీలి సీరాగట్టీ నీటుగొస్తావుంటే
వొయ్యార మొలికించు నాయెంకీ !
వొనలచ్చి మనిపించు నాయెంకీ !

యెంకి వస్తాదాని యెదురూగ నేబోయి
గట్టుఁదా దాని కంటి కాపడగానే
కాలు కదపాలేదు నాయెంకీ !
కరిగి నీరౌతాది నాయెంకీ !

మాటలన్నీ సెప్పి మంచెకిందా కెల్లి
గోనెపట్టా యేసి గొంగడీ పైనేసి
కూలాసగుంటాది నాయెంకీ !
కులుకు సూపెడతాది నాయెంకి !

యేతా మెత్తేకాడ యెదురుగ కూకుండి...
మల్లీ యెప్పటల్లే తెల్లారబోతుంటే...
సెందురుణ్ణీ తిట్టు నాయెంకీ !
సూరీయుణ్ణీ తిట్టు నాయెంకీ !

## యెంకి ముచ్చట్లు

యెన్నాని సెప్పేది యెంకి ముచ్చట్లు !
యేటి సెప్పేది నాయెంకి ముచ్చట్లు ?
దొడ్డితోవ కళ్ళొ తొంగి సూడంగానే
'తోటకాడే వుండు త్వరగొస్త'నంటాది ॥

యెన్నాని సెప్పేది. . . . .
యెంకి రాలేదని యెటో సూత్తా వుంటె
యెనకాలగా వచ్చి 'యెవురువో?'రంటాదీ?
యెన్నాని సెప్పేది. . . . .

'సిట్టి సేబా'సాని నిట్టూర మేత్తుంటే
మాటా యినబడనటు మరి యేటో సెపుతాదీ

యెన్నాని సెప్పేది. . . . .
'కోడిగూసేసరికి కొంపకెల్లాలి, నీ
కోసరమె సెపుతాను కోపమొ' ద్దంటాది ॥
యెన్నాని సెప్పేది. . . . .

' యెంత సేపున్నాను యిడిసి పెట్టాలేవు
తగువోళ్లలో మనకు తలవంపు'లంటాదీ ॥
యెన్నాని సెప్పేది. . . . .

యెనకెనక సూత్తానె యెల్లుతా వుంటాది,
యెన్నాని సెప్పేది యెంకి ముచ్చట్లు !
యెన్నాని సెప్పేది నాయెంకి ముచ్చట్లు ?

## యెంకితో తిరపతి

యెంకీ, నాతోటి రాయే !
మన వెంకటేశ్వరుడ్ని యెల్లి సూసొద్దాము !
ఆవుల్ని దూడల్ని
అత్తోరి కాడుంచి,
మూటాముల్లీ గట్టి,
ముసిలోళ్ళతో సెప్పి,
యెంకీ, నాతోటి రాయే. . . . .

అసా◌ు ◌ు దేటో
వూసూ లాడుకొంట,
కొండ మెట్లన్నీ నీ
కొంగట్టు కెక్కాలి,
యెంకీ, నాతోటి రాయే. . . .

'రేతిరి పగటేల
రెప్పెయ్య కెంకీని
సల్లంగ సూడ'మని
సా◌ుతో జెప్పాలి,
యెంకీ, నాతోటి రాయే. . . .

## సత్తెకాలపు నాయెంకి

“నీతోనే ఉంటాను నాయుడు బావా !
నీ మాటే యింటాను నాయుడు బావా !”
‘సరుకు లేఁకావాలె సంతన పిల్లా?’
‘నువ్వు మరమఁడిసి మనసియ్యి నాయుడు బావా !
‘సక్కదనమున కేఁత్తు సంతన పిల్లా?’
‘నువ్వు సల్లగుండు పద్దాకా నాయుడు బావా!’
‘యేడనే నీ కాపురమో యెల్తురు పిల్లా?’
‘నీ నీడలోనే మేడ కడతా నాయుడు బావా !
‘నీతోనే ఉంటే వుంటాను నాయుడు బావా !
నీ మాటె యింటాను నాయుడు బావా !’

## దూరాన యెంకి

యాడుంటివే, యెంకీ, యాడుంటివే ?
పూతోరి పందిట్లో
సీతాయి యెల్తుంటె
నీ తళుకు గేపగాన
నా తల తిరిగిందోలె !
యాడుంటివే, యెంకీ, యాడుంటివే ?

మాఁడితోట కెల్లి
మంచీ పండోటి గోసి
యేటోగానీ, నోట్లేస్తే
యిసమై పోయిందొలే !
యాడుంటివే, యెంకీ, యాడుంటివే ?

పొత్తేళ్ల జొన్న సేలో
సిత్తరమై పోతాది
గమ్మెన వోన వస్తే
గుండెగిరి పోయెనోలె !
యాడుంటివే, యెంకీ, యాడుంటివే ?

## యేటిదరి నాయెంకి

యీ రేతిరి రొక్క తెవు యే మొచ్చినావే?

ఆడు నే నిక్కడె ఆడినామమ్మా!

యేటి నురగల కేటి యేటి సూశేవే?

మావోడి మనసటె మరుగుతాదమ్మా!

సెంద్రవొంకలో యేఁ సిత్రమున్నాదే?

వొంక పోగానె మా వొడొస్తడమ్మా !

ఆడు నే నిక్కడే ఆడినమమ్మా !

మా వోడి మనసటె మరుగుతాదమ్మా !

ఆ పొద్దె మన పొత్తు అయిపోయె నెంకీ !

## రా వొద్దె!

రావొద్దె నా పక్క రావొద్దె యెంకీ !
ఆ పొద్దె మన పొత్తు లయిపోయె నెంకీ!
నీ ఁద పాణాలు నిలుపుకొంటా వచ్చి,
అద్ద రేతిర్లోనె అడివంత తిరిగానె !!

రావొద్దె నా పక్క రావొద్దె యెంకీ !
ఆ పొద్దె మన పొత్తు లయిపోయె నెంకీ!
గట్టెక్కి సూసాను ! పుట్టెక్కి సూసానె !
కల్ల కపటము లేని పిల్లవను కున్నానె !!

రావొద్దె నా పక్క రావొద్దె యెంకీ !
ఆ పొద్దె మన పొత్తు లయిపోయె నెంకీ!
యేడ నువ్వుండావొ యేళ్ళన్ని యీదానె !!
యేటి సేస్తుండావొ యీశ్వరుణ్ణడిగానె !!

రావొద్దె నా పక్క రావొద్దె యెంకీ !
ఆ పొద్దె మన పొత్తు లయిపోయె నెంకీ !

## మాయదారి తమ్ముడు (కృష్ణుడు)

నా సిన్ని తమ్ముణ్ణి నా కియ్యరయ్యో !
యేడుకొండలవోడ! యెంకటేశ్వరుడా !

ఇంతోళ్ల మప్పూడు యీడ నిలుచుంటేని
నన్ను తరిమేసి మా వోడ్ని దాశావంట !
నా సిన్ని తమ్ముణ్ణి నా కియ్యరయ్యో !
యేడుకొండలవోడ! యెంకటేశ్వరుడా !

'యీసరికి మరిదీని నే సూడలే' దాని,
యెంకి కూడ నిన్ను యేడుకోవచ్చింది !
నా సిన్ని తమ్ముణ్ణి నా కియ్యరయ్యో !
యేడుకొండలవోడ! యెంకటేశ్వరుడా !

'పిల్లోడ్ని వోపాలి బేగి తెమ్మన'మాని
మాయమ్మ రేతిరి మరి మారి సెప్పింది !
నా సిన్ని తమ్ముణ్ణి నా కియ్యరయ్యో !
యేడుకొండలవోడ! యెంకటేశ్వరుడా !

మావోళ్ళు సూశాక మళ్ళీ నీకిత్తారు
నా సిన్ని తమ్ముణ్ణి నా కియ్యరయ్యో !
యేడుకొండలవోడ! యెంకటేశ్వరుడా !

నన్నిడిసిపెట్టెల్లినాడే,
నారాజు...
మొన్న తిరిగొస్తనన్నాడే నారాజు !
నీలు తేబోతుంటె, నీ తోడె... వోలమ్మ !

నా యెంటె యెవరోను నడిసినట్టుంటాదె !
నన్నిడిసిపెట్టెల్లినాడే,
నా రాజు. . .

అద్దములో సూత్తుంటె అదియేటో సిగ్గమ్మ !
నా యెనక యెవురోను నవ్వినట్టుంటాదె
నన్నిడిసిపెట్టెల్లినాడే,
నారాజు . . .

నల్లని యెన్నెట్లో సాపేసి కూకుంటె. . .
ఒట్టమ్మ ... ఒల్లంత ఉలికులికిపడతాదె !
నన్నిడిసిపెట్టెల్లినాడే,
నారాజు. . .

నీత్రైనవోడె, నా రా తెట్టగుంటాదొ !
కళ్ళులో సత్తెముగ కట్టి నట్టుంటాడె !
నన్నిడిసి పెట్టెల్లినాడే,
నారాజు...
మొన్న తిరిగొస్తనన్నాడె !!

## 11.న◌ులి ◌ుంగిన నాయెంకి

యెంకివొంటి పిల్ల లేదోయిలేదోయి !
యెంకినావొంకింక రాదోయి రాదోయి !
మెళ్ళోనుపూసల పేరు,
తల్లోపూవుల పేరు,
కళ్ళుత్తితేసాలు
కనకాభిసేకాలు!
యెంకివొంటిపిల్ల లేదోయి లేదోయి!
యెంకినావొంకింక రాదోయి రాదోయి !

సెక్కిటసిన్నీ మచ్చ,
సెపితేసాలదు లచ్చ!
వొక్కనవ్వే యేలు
వొజ్జిరవొయిడూరాలు !
యెంకివొంటిపిల్ల లేదోయి లేదోయి!
యెంకినావొంకింక రాదోయి రాదోయి !

పదమూపాడిందంటె
పాపాలుపోవాల !
కతలూసెప్పిందంటె
కలకాలముండాల!
యెంకివొంటిపిల్ల లేదోయి లేదోయి!
యెంకినావొంకింక రాదోయి రాదోయి !

తోటంతాసీకట్లే !
దొడ్డీసీకటిమయిమె !
కూటికెళితే గుండె
గుబగుబమంటూబయమె
యెంకివొంటిపిల్ల లేదోయి లేదోయి!
యెంకినావొంకింక రాదోయి రాదోయి !

రాసోరింటికైన
రంగుతెచ్చే పిల్ల!
నాసొమ్ము... నా గుండె
న◌ులి◌ుంగిన పిల్ల
యెంకివొంటిపిల్ల లేదోయి లేదోయి!
యెంకినావొంకింక రాదోయి రాదోయి !

## 12.కటిగ్గుండెలనాయెంకి

నీవెల్లి పోయినావంటే,
పచ్చినై,
నేనెటోకోట్లాడుతుంటే;
యిరుగమ్మలక్కల్లోనీవా
నాయెంకి
యెకసక్కెమాడుతున్నావా !
నిన్నురచ్చించమంటావె
పద్దాక,
యెన్నోదణ్ణాలు పెట్టేనె!
వొన్నెసీరలు గట్టి నీవా,
నాయెంకి,
వోసుగాతిరుగుతున్నావా !
పొద్దత్తమానాలుకాదే
నీవూసె
వొద్దన్నానూమరపు రాదే !
అమ్మలక్కలతోటి నీవా,
నాయెంకి,
సెమ్మసెక్కాలాడుతున్నావా!
రేతిర్లోమన తోట కాడా !
వొక్కణ్ణీ,
నాతిప్ప లీశ్వరుడు లేడా?
సీకుసింతా లేక నీవా,
నాయెంకి,
పోకల్లెపొండుకున్నావా !

తోటవూసు

తోటవూసంటేసికాకూ,
యెంకి
తోటియెల్లేదాని సోకూ!
బంతి సేమంతట్ల
పరువంతామాసింది,
మల్లెంటుమెల్లంగ
మారుమొగమేసింది !
తోటవూసంటేసికాకూ,
యెంకి.. . .
తూర్పు రేవు మళ్ళేటి.
దుబ్బుదుట్రా యేటి;
అంటుమా◌ళ్ళేటి,
ఆ వొరసపళ్ళేటి !
తోటవూసంటేసికాకూ,
యెంకి.. . .
గొడ్డూగోదా బెంగ
గొనిసిక్కిపోనాయి
గడ్డిమేటిని సూత్తె
కడుపెసెరువౌతాది !
తోటవూసంటేసికాకూ,
యెంకి.. . .
నూతికాడేసోకు
యేతాముదే సోకు;
పోయి'పాడో' యంటే
'వో'యంట పలికే◌!
తోటవూసంటేసికాకూ,
యెంకి.. . .
బలముసీదాపోయి
బడుగునై! పోనాను !
కుష్టారామా యంట
కూకోవలిసొచ్చింది !
తోటవూసంటేసికాకూ
యెంకి.. . .

## 14.యెంకితో బద్రాద్రి

ఆడనీ సుక్కాని ఈడ నే గెడయేసి
పడవెక్కిబద్రాద్రి పోదామా
బద్రాద్రిరాముణ్ణి సూదామా!
గోదారిగంగలో కొంగు కొంగూగట్టి
కరువుతీరాబుటక లేదామా?
సరిగంగెతాణాలు సేదామా !
కొత్తమడతలు కట్టుకోనిపెజలోకెల్లి
'రామన్నరాముడో'-యందామా?
రామకతలే పోయి యిందామా!
పంజరముకెదురుంగ జంటగా నిలుసుండి
సాంబవోరికిదణ్ణమెడదామా!
సాపసుట్టగనేల బడదామా!
ఈడనీ సుక్కాని ఆడ నే గెడయేసి
పడవెక్కిమన పల్లె కెడదామా!
బద్రాద్రిరాముణ్ణి సూదామా!

## 15.యెత్రి సరదాలు

యెంకివస్తాదాని
యెదురుతెన్నులు కాసి,
దిగులుట్టి,తలదించి,
తిరిగిసూసేతలికి . . .
యెంకిరావాలి! నా యెదరనిలవాలి!
కులుకుతానన్నేటో పలకరించాలి!
పిల్లపొరుగూ రెల్లి
మల్లిరాలేదని,
వొల్లంగవుడుకెత్తి
వొక్కణ్ణిపాడుకుంటె ....
ఘల్లుమంటూయెంకి కాలు పెట్టాలి!
'యెల్లివొచ్చా' నంట యెంకినవ్వాలి!
యెంకికోపా లొచ్చి
యేదేశమో పోయి,
కల్లోనకాపడితె
కళ్ళుతెరిసే తలికి
తళుకుమనియెంకి నా దరికి రావాలి!
'నిదరకాబో' సంటు నింద నాడాలి!

## 16. యెంకిసూపు

పదిమందిలో,'యెంకి
పాట'నే పాడంగ
గోడసాటున యెంకి గుటకలేసేయేళ,
సూడాలినా యెంకి సూపు లాయేళ!
సూడాలినా యెంకి సోద్దె మాయేళ!
'నాపాటె పా'టంట
'నామాటె మా' టంట
నలుగురమ్మలుసేరి నను మెచ్చుతావుంటె
సూడాలినా యెంకి సూపు లాయేళ!
సూడాలినా యెంకి సోద్దె మాయేళ!
పొరుగమ్మతోనేను
వొరసలాడే యేళ,
పొలమెల్లినే పొద్దుపోయి వచ్చేయేళ,
సూడాలినా యెంకి సూపు లాయేళ!
సూడాలినా యెంకి సోద్దె మాయేళ!

## 17.యెఱ్ఱి నాయెంకి

యెనకజన్మములోన
'యెవరమో'నంటి!
సిగ్గొచ్చినవ్వింది
సిలక...నా యెంకి
'ముందుమనకే జల్మ
ముందోలె'యంటి !
తెల్లతెలబోయింది
పిల్ల...నాయెంకి !
'యెన్నాళ్ళొమనకోలె
యీసుకము' లంటి !
కంటనీ రెట్టింది
జంట...నాయెంకి !

## 18.యెంకి పయనం

పడుకుంటెనాకేటొ బ్రమ పుట్టినాదీ!
కడుపులోసెయ్యేసి కలిపేసినాదీ!

ఎడతెగనిజలమంట!
నడమనోపడవంట!
పడవెక్కినా యెంకి పయన మయ్యిందంట!
పడుకుంటెనాకేటొ బ్రమ పుట్టినాదీ!
కడుపులోసెయ్యేసి కలిపేసినాదీ!
యెంకేటొబ్రమ పుట్టి
యెనకతిరిగిందంట !
సందెగాలికి పడవ సాగిపోయిందంట!
పడుకుంటెనాకేటొ బ్రమ పుట్టినాదీ!
కడుపులోసెయ్యేసి కలిపేసినాదీ!
నీటిగాలికియెంకి
పైటెగురుతాదంట!
పడిపోయినంటేటొ పడ వెల్లినాదంట!
పడుకుంటెనాకేటొ బ్రమ పుట్టినాదీ!
కడుపులోసెయ్యేసి కలిపేసినాదీ!
పిల్లసిగలోపూలు
కళ్ళిప్పినాయంట!
◌ఁడిసిపాటునదోనె ◌ిఁరిపోయిందంట!
పడుకుంటెనాకేటొ బ్రమ పుట్టినాదీ!
కడుపులోసెయ్యేసి కలిపేసినాదీ!
మెడపాటుపూసోటి
◌ఁనుకుమంటాదంట!
పంతాగంతేసి పడవ పోయిందంట!
పడుకుంటెనాకేటొ బ్రమ పుట్టినాదీ!
కడుపులోసెయ్యేసి కలిపేసినాదీ!
అంసల్లె,బొమ్మల్లె,
అందాలబరిణల్లె,
సుక్కల్లె,నా యెంకి సురిగిపోయిందంట!
పడుకుంటెనాకేటొ బ్రమ పుట్టినాదీ!
కడుపులోసెయ్యేసి కలిపేసినాదీ!

## 19.కనుబొమ్మ

నన్నుతలుసుకు యెంకి కన్నుమూయాలి !
కనుబొమ్మసూడాలి !
కరిగిపోవాలి!

నన్నుకలలో సూసి నవ్వుకోవాలి!
కనుబొమ్మసూడాలి !
కరువుదీరాలి !
నిదరలోసిగ పూలు సదురుకోవాలి!
కనుబొమ్మసూడాలి !
కమ్మగుండాలి!
పిలుపేదోయినగానె తెలి◌రావాలి !
కనుబొమ్మసూడాలి !
కతలుతెలియాలి !

## 20.సాలు ! సాలు !

మనిసేసాలు ! మనిసి మాటేసాలు !
మనసివోససె సాలు ! మనిసే సాలు!
ఏతాముకెదురుంగ యెంకుంటెసాలు !
వొంటరిగసిటికేసి కుంటకలిపేను!!
మనిసేసాలు !. . . . .
యెంకిసందల గలగ లినబడితేసాలు !
కళుమూసుకుని నీరు మళ్లకెత్తేను !!
మనిసేసాలు !. . . . .
యెంకిగా లొకసారి యిసిరినా సాలు !
తోటంతరాజల్లె తొ◌్వ పోసేను!!
మనిసేసాలు !. . . . .
అందాలనాయెంకి వుందంటెసాలు !
నిబ్బరముగారే|త్రి నిదుర పొయ్యేను!!
మనిసేసాలు !. . . . .

## 21. ఆ కాలపునాయెంకి

దూరాననారాజు కేరాయిడౌనో !
ఈ రోజునా రాత లే రాలపాలో!
సీమసిటుకనగానె
సెదిరిపోతాదిమనసు...
కాకమ్మ సేతైన కబురంపడారాజు!
దూరాననారాజు కేరాయిడౌనో !. . .. .
కళ్లకేటో మబ్బు

గుమ్మనట్టుంటాది!
నిదరల్లోనా వొల్లు నీరసిత్తున్నాది
దూరాననారాజు కేరాయిడౌనో !. . .. .
ఆవు'లంబా'యంట !
అడిలిపోతుండాయి...
గుండెల్లోవుండుండి గుబులుబిగులౌతాది !
దూరాననారాజు కేరాయిడౌనో !. . .. .
తులిసెమ్మవొరిగింది,
తొలిపూసపెరిగింది...
మనసులోనా బొమ్మ మసకమసకేసింది
దూరాననారాజు కేరాయిడౌనో !. . .. .

## 22.ఉత్తమాయిల్లాలు

ఉత్తమాయిల్లాలి నోయీ !
నన్నుసురుపెడితే దోస మోయీ!
నిదరలోనిను సూసి సెదిరేనేనమోమనసు !
పొరుగువోరంత నా సరస కురికారంట!
ఉత్తమాయిల్లాలి నోయీ !. . . .
'ఏలనేనవ్వం'ట! 'ఏడుపేలే'యంట !
పదిమంది- అయింత పగలబడినారంట !
ఉత్తమాయిల్లాలి నోయీ !. . . .
గాలెంటవోయమ్మ ! ధూళెంటవోయమ్మ !
యిరుగుపొరుగోరంత యిరగబడి నారంట!
ఉత్తమాయిల్లాలి నోయీ !
సాటునుండేయెంకి సబకు రాజేశావ?
పదిమందినోళ్లలో పడుమంటరాశాడ?
ఉత్తమాయిల్లాలి నోయీ !. . . .

## 23. పిల్లోడు

యెంకితోతీర్తాని కెల్లాలి,
సంకలోపిల్లోడు సంబ్రాలుపడుతుంటె !
యెంకితోతీర్తాని కెల్లాలి!
నెత్తిమూటలనెత్తుకోవాలి !
కొత్తమడతల దీసికట్టాలి !

అడ◌దారుల యెంట నడవాలి!
బరువుమారుసుకొంట పక్కున్ననవ్వాలి !
యెంకితోతీర్తాని కెల్లాలి!
సంకలోపిల్లోడు సంబ్రాలుపడుతుంటె !
యెంకితోతీర్తాని కెల్లాలి!
తాతనాటీవూసూ తలవాలి!
దారిపొడుగున కీసులాడాలి!
'తప్పునీదే' యంట దెప్పాలి!
దైవమున్నాడాని ధడిపించుకోవాలి!
యెంకితోతీర్తాని కెల్లాలి!
సంకలోపిల్లోడు సంబ్రాలుపడుతుంటె !
యెంకితోతీర్తాని కెల్లాలి!
కతకాడకూసింత నిలవాలి !
కతగాడుమావూసె సెప్పాలి !
ననుసూసి పిల్లోడు నవ్వాలి!
మాలోనమామేటో మతులిరుచుకోవాలి!
యెంకితోతీర్తాని కెల్లాలి!
సంకలోపిల్లోడు సంబ్రాలుపడుతుంటె !
యెంకితోతీర్తాని కెల్లాలి!
కోనేటిలోతాన మాడాలి !
గుడిసుట్టుముమ్మారు తిరగాలి!
కోపాలుతాపాలు మానాలి !
యిద్దరముపిల్లోణ్ణి యీశుడికిసూపాలి !
యెంకితోతీర్తాని కెల్లాలి!
సంకలోపిల్లోడు సంబ్రాలుపడుతుంటె !
యెంకితోతీర్తాని కెల్లాలి!

## 24.ముందు పుటక

నాపక్కతిరిగి మాటాడవా? యెంకి !
యీసిక్కు నీ ◌ప్పగలవా?
యీజంట ◌డిపోయి
యేవాడనోతేలి,
యెంకిసాటినగానె
యెదరనిలిసేదెవరొ?
నాసూపు

సెదరగొట్టేదెవరో ?
నాతోవ
సదును సే సేదెవరో?
నాపక్కతిరిగి మాటాడవా? యెంకి ?
యీసిక్కు నీ ెప్పగలవా?
మన సేతితోనాటి
మనసొంతమని
మనకోటయీతోట
మరపురాకుంటాదా?
నాగుండె
మరిగిపోకుంటాదా?
నాపక్కతిరిగి మాటాడవా?యెంకి !
యీసిక్కు నీ ెప్పగలవా?
వొయికుంటమేనీతో
వొరుగుతాదనినమ్మ
కలిసున్ననాకాసి
కన్నెత్తిసూసేవ
నీవొన్నె
సిన్నెలుసూసేవ ?
యింతింత!
అన్నెయమంటాదా?
నాపక్కతిరిగి మాటాడవా?యెంకి !
యీసిక్కు నీ ెప్పగలవా?

## 25.పంట సేలకే పయనం

యీయేపునోయావు అ యేపునోయావు !
జోడావులకునడుమ నా యెంకి,
యీడు
జోడుగానిలుసుంటె నా యెంకి,
ఆటలాడతా కలిసుంటెనాయెంకి,
నన్నెసూడుమన్నటుండునాయెంకి !

ఈ యేపునోయేరు ఆ యేపు నోయేరు
యేళ్ళరెంటికి నడుమనాయెంకి తలను
పాలకడవెత్తుకొని నా యెంకి,సేత

పూలుపుణుకొంట నా యెంకి,
పూలబూరవోయిస్తానె నా యెంకి,
నన్నెపోలుండుమంటాదినా యెంకి !
యీకాడ నోకొండ ఆ కాడ నోకొండ
కొందకోనల నడుమనా యెంకి,
పాలకుండ దించుకోని నాయెంకి,
గుడికి
దండమెడత వుంటెనా యెంకి,
సూడరెండేళ్ళ కనిపించునాయెంకి !
ఈసాయనోసేను ఆ సాయ నోసేను
నేలరెంటికి నడుమనా యెంకి,
పాలు
పూలునాకందిచ్చి నాయెంకి,
'సొమ్ము
లేలమన' కంటాది నాయెంకి,
గుండె
టాలిపుట్టిస్తాది నాయెంకి!

## 26.సాటేలా?

సాటేలానీకు మాటేలా? సిన్నతనమేలా?సిగ్గేలా?
ఆ సీమయీా సీమ
అందరందాలు
తిన్నంగనినుసూసె
దిద్దుకుంటారు?
సాటేలా?నీకు మాటేలా. .. .
ముందుమన పాపణ్ణి
కిందదిగనీరు,
యెంకికో వంటారు !
సాటేలా?నీకు మాటేలా. .. .
యెంకొక్క దేవతై
యెలిసెనంటారు....
యింటింటపెడతారు
యెంకినీ పేరు !
సాటేలా?నీకు మాటేలా. .. .

## 27.దీపం

ఆరిపేయవెదీపమా!
యెలుగులోనీ ◌ిద- నిలపలేనేమనసు !
ఆరిపేయవెదీపమూ !
జిమ్ముమంటాతోట
సీకటైపోవాలి,
సీకట్లోసూడాలి
నీకళ్ల తళతళలు
ఆరిపేయవెదీపమూ !
తళుకుతోనీ రూపు
తలుసుకొనితలుసుకొని
సీకట్లోనా కళ్ళు
సిల్లులడసూడాలి !
ఆరిపేయవెదీపమూ. . . .
సూపులేఆపేసి
రూపువూసే మరిసి
వొకరెరుగకింకొకరు
వొరిగినిదరోదాము !
ఆరిపేయవెదీపమూ !

## 28.కనుపాప

అద్దమేలంటాది అందాలుతెలప
ముద్దుమాటలకెంకిదే ముందు నడక!
అద్దమేలంటాది అందాలుతెలప !....
కంటెదరనాకాడ కనిపాపలో నీడ
సూసుకొంటానొసట సుక్కెట్టుకుంటాది!
అద్దమేలంటాది అందాలుతెలప
ముద్దుమాటలకెంకిదే ముందు నడక!
కనిపాపలో నీడగని నవ్వుకుంటాది
మొకముసిటిలిస్తాది రకరకములవుతాది!
అద్దమేలంటాది అందాలుతెలప
ముద్దుమాటలకెంకిదే ముందు నడక!
కంటిదరినాకాడ కంట నీరెడతాది
కనిపాపలో నీడ మనసదరగొడతాది

అద్దమేలంటాది అందాలుతెలప !
ముద్దుమాటలకెంకిదే ముందు నడక!

## 29.పడవ

ఆపలేనేయెంకి యీా పడవ యిసురు!
పాడలేనేయెంకి పదము లీరొాదలో !
పడవసల్లగ నడిపి
పదముసదు వంటావు !
కస్సుమంటాయేరు
గాలినెగ్గబోసింది ?
ఆపలేనేయెంకి యీా పడవ యిసురు!. . . .
వోరుగాలేపాట
దారికడతా వుంది !
బేటికురికే సాట
నోటగొడతా వుంది !
ఆపలేనేయెంకి యీా పడవ యిసురు!. . . .
తలమలుపుకొనిపట
తరలిందికామోసు !
దేముడల్లేలోనె
తిరుగుతున్నాదేటో !
ఆపలేనేయెంకి యీా పడవ యిసురు!. . . .
యెన్నెలణటేపాట
కెంతమనసవుతాదొ !
పాటసాగేతలికి
పయనమేమవుతాదో !
ఆపలేనేయెంకి యీా పడవ యిసురు!. . . .

## 30.ముందు గతి

ఎక్కవేకొండ! నెక్కవే !
నాపక్క నెంకి యెక్కవే!
కొండనెక్కవే !
పక్కసూపులు మాని
పయికెల్లిపోదాము

యెక్కవే! కొండ నెక్కవే !
నాపక్క నెంకీ యెక్కవే!
ముందునువ్వుంటె నే
కిందానిలబడగలదు
నీనీడనే తొక్కు
కొనిసులువుగ రాగల !
నెక్కవే! కొండ నెక్కవే !
నాపక్క నెంకీ యెక్కవే!
నాలుగడుగు లేసి
నవ్వుతోపిలు యెంకి !
పిలుపునవ్వే నాకు
ములుగఱ్ఱకాగలదు !
యెక్కవే! కొండ నెక్కవే !
నాపక్క నెంకీ యెక్కవే!
తెల్లన్నినీ పైట
సల్లంగయిసురోలె
ఆగాలినా కాలికటే
బగబగ మండు
నెక్కవే! కొండ నెక్కవే !
నాపక్క నెంకీ యెక్కవే!
పదిమెట్లుపయికెల్లి
సల్లకుండాసూడు...
పగబట్టుపామల్లె
పయికిసఱ్ఱున వత్తు
నెక్కవే! కొండ నెక్కవే !
నాపక్క నెంకీ యెక్కవే!
యెల్లెల్లిపయికెల్లి
యిద్దరముకలిసి
మూటాలివతలపెట్టి
మునిగిపోదముపైనే
యెక్కవే! కొండ నెక్కవే !
నాపక్క నెంకీ యెక్కవే!

## 31.గోవుమాలచ్చిః

గోవుమా లచ్చి◌ంకి కోటిదణ్ణాలు,
మనిషికైనాలేని మంచి పోకిళ్ళు!
యెంకితోకూకుండి
యింతసెపుతుంటె
తనతోటిమనివల్లె
తలతిప్పుతాదీ !
గోవుమా లచ్చి◌ంకి కోటిదణ్ణాలు. . . .
యెంకిసరసాలాడ
జంకుతావుంటే,
సూసిసూడక కన్ను
ముసితెరిసేదీ !
గోవుమా లచ్చి◌ంకి కోటిదణ్ణాలు. . . .
కోరికూకుని నేనె
పోరుపెడుతుంటే,
తల్లిడిల్లిపిల్లల్లె
తెల్లపోతాదీ!
గోవుమా లచ్చి◌ంకి కోటిదణ్ణాలు. . . .

## 32.ముత్యాలపేరు

అద్దములోనారాజు
అంతనీరూపు !
ఇంతముత్తములోన
యిరికెనేలాగు ?
ఇన్నిపొంకాలున్న యెంకివేనీవు !
ఇంతనా గుండెలో యి◌ుడిపోలేదా!
వోసూపె,నోరూపె,
వోనవ్వె నా రాజా !
యిన్నింటివో పాలె !
యెటుసెదిరినాదో ?
మాటలో,మనసులో, మంచిలో-యెంకి !
సొగసునీ వోసారె అగపడవ నాకు!
అటూతిరగ ◌టు మసల
నామరమ మేటో !
ఆణిముత్తెము లోన
ఆడిపోతావే?

కునుకల్లె,సినుకల్లె, కూకుండెయెంకీ !
కనబడకెమనసులో గంతులేయవటే?

## 34.ఆనాటి నావోడు

ఆనాటినావోడు సెందురూడా,
అలిగిరాలేదోయి సెందురూడా
'యెంకి!మన ిద్దరమె
యెవ్వరో'ద్దన్నాడు,
'యీసేలు యీ తోట
లింకనీ'వన్నాడు ...
మాటాడుతుండగాసెందురూడా !
మంచిదాపోయేవు సెందురూడా!!
'కలకాలఁదినమె
నిలుసుమన'కన్నాడు;
'గాలికైనా తాను
కవుగిలీ'నన్నాడు...
ననుసూసినవ్వేవు సెందురూడా!
నాయమానా ముద్దు సెందురూడా!
నాకాసిసూశాడు
నాకాసిసూశాడు
'మద్దెసెంద్రుడై మనకు!
పెద్దమని'సన్నాడు ...
కన్నీరునీకేల సెందురూడా !
కనికారమేశాన సెందురూండా !!

## 35.సుక్క

సుక్కెక్కడున్నాదొసూడవే చెల్లీ!
బారెడైనాకొండ పైకి సాగిందేమో !
సుక్కెక్కడున్నాదొసూడవే ! చెల్లీ.. . .
తానునిలిపిన గడువుదాటిపోనేలేదు...
కాలుసేతులు పక్క కంటుకొనిపోనాయి !
సుక్కెక్కడున్నాదొసూడవే ! చెల్లీ.. . .
సుక్కతోనెకొండ లెక్కొత్తునన్నాడు...
మబ్బొ,మనిసో కొండ మలుపుకురకాయించి!. . . .
సుక్కెక్కడున్నాదొసూడవే ! చెల్లీ.. . .

వొకటొకటిగాబొట్లు వొదిగి దిగిరావాలి...
తోటయెలపటగలగ లేటొయినసీవమ్మ !
సుక్కెక్కడున్నాదొసూడవే ! చెల్లీ.. . .
నాసొగసు నన్నైన సూసుకోనీడమ్మ....
ఆవుమెళ్ళో ముచ్వలటెమోగినవేటె !
సుక్కెక్కడున్నాదొసూడవే ! చెల్లీ.. . .

## 36.ఉత్తమాటలు

'వుత్తమాటలునీం పొ'మ్మందిరా
యెంకి
'కొత్తపాటలు పాడుకొ'మ్మందిరా
వూర్తైలనని పలికి
మారేసమేసుకొని
'సకినాలపాటొచ్చు
సకినమడు' గన్నాను.....
'వుత్తమాటలునీం పొ'మ్మందిరా,
యెంకి
'కొత్తపాటలు పాడుకొ' మ్మందిరా.
'యీరోజు నీ రాజు
వూరెల్లినా'డంటి,
'యేరాపులోరూపు
మారిపోయిం'దంటి....
'వుత్తమాటలునీం పొ'మ్మందిరా,
యెంకి
'కొత్తపాటలు పాడుకొ' మ్మందిరా.
'మొదలంు రీయేటి
మొగనెకలిశా' రంటి
'మెరుపల్లిపాటెత్తి
మురిపించినా'డంటి
'వుత్తమాటలునీం పొ'మ్మందిరా,
యెంకి
'కొత్తపాటలు పాడుకొ' మ్మందిరా.
'కొద్దిలోవొరహాల
కొడుకునెత్తే 'వంటి
'యీనిజమ్ము తేలేక

యీనాములి' మ్మంటి
'వుత్తమాటలునీం పొ'మ్మందిరా,
యెంకి
'కొత్తపాటలు పాడుకొ' మ్మందిరా.

## కొత్తపాటలు

### వెలుగునీడలు

కోటిగొంతులు కలిసి
పాటపాడేతీరు
వెలుగునీడల నడుమ
నిలిచిఆలింతు
ఏటిఁలఁల లోన
తోటనవనవలోన
వెలుగునీడల పొత్తు
తెలిసిపాలింతు
'ఎంకెవ్వ'రనిలోక
మెపుడైనకదిపితే
వెలుగునీడలవైపు
వేలుసూపింతు !

### సాము

కత్తిఁదే సాము, కొత్తిఁదేకూడు
సత్తువెరిగిన వారె ఁస్తు పోయేరు!
ఎన్నడూనా నోటి
సున్నితముపోనీదు...
కటువైనపలుకంటె
కలివెలవుతాది!
కత్తిఁదే సాము, కొత్తిఁదేకూడు
సత్తువెరిగిన వారె ఁస్తు పోయేరు!
సూపుతోమాటాడి
వూపిరితోతెనిగించు;
తొలిగినాకలిగినా
దూరదురాయనే!
కత్తిఁదే సాము, కొత్తిఁదేకూడు
సత్తువెరిగిన వారె ఁస్తు పోయేరు!
మనయంకెయని, కాని

సనువులకుపోరాదు...
తొలిగినాకలిగినా
దూరానదూరానే !
కత్తిఁదే సాము, కొత్తిఁదేకూడు
సత్తువెరిగిన వారె ంస్తు పోయేరు!

తెరచాటు

లేపకేనా యెంకి లేపకే నిదరా?
యీపాటిసుకమూ నేనింతవరకెరుగనే ?
లేపకేనా యెంకి. . . .
కలలోననా యెంకి
కలతసెపుతున్నాది...
వులుకులికిపడుకొంట
'ఊఁ!'కొట్టుతున్నాను! లేపకే. . .
కతలోనిమనిసల్లె
కాసింతలోమారి
కనికట్టుపనులతో
కతనడుపుతున్నాదిలేపకే. . .
రెక్కలతోపైకెగిరి
సుక్కల్లెదిగుతాది....
కొత్తనవ్వుల కులుకు
కొత్తమెరుపుల తళుకు! లేపకే . . .
తెలిఁరానీయకే
కలకరిగిపోతాది....
ఒక్కనేనే నీకు
పెక్కునీవులునాకు ! లేపకే. . .

రాగతనం

కొమ్మలోకోకిలా 'కో' యంటదే.. .
రాగతనమోయేమో బాగు వోగెరుగదే!
కొమ్మలోకోకిలా. . .
యెంకిదూరా నుండె,
ఏటిదరినేనుంటి...
'సావాసఁంకెవరో
సందడెవరో'నంటి? కొమ్మలో.. .

పూలెరుగనా కోత
నీలెరుగనా మోత...
మనుగడలకెవరితో
మనసుకలిపేదంటి ? కొమ్మలో.. .
ఏటికడుపునదాగి
తోటనిదురోయింది
'ఆలనా' నా సొదకు
'పాలనా' యనుకొంటి కొమ్మలో.. .
తరిఁతరిమేశాను
తిరిగి'కోకో' యంది....
అడిందెఆటగా
పాడిందెపాటగా ! కొమ్మలో. . .

పూలబాసలు

పూలబాసలు తెలుసుయెంకి కీ
తోట
పూలమనసు తెలుసుయెంకి కీ !
పులమొక్కల నీటి
జాలుగనినఇలుసు
పులన్నీనీ పాటె
అలించెనంటాది ! పూల బాసలు.. .
పూలంటుకాలంటి
పున్నెముందంటాది;
వగలమారీపడుచు
నగదొడిగెనంటాది ! పూల.. .
తెరలెత్తిపూపడవ
పరుగెత్తుతావుంటె,
దారెంటపూలొంగి
దణ్ణఁడెనంటాది పూల. ..
పూలతోఁయ్యాలు
పూలల్లోకయ్యాలు
మాసల్లెనన్నుంచి
తానెపూవౌనేమొ ! పూల. . .

కలతనిదర

ఈ రేయినన్నొల్ల నేరవా?రాజా !
ఎన్నెలలసొగసంత యేటిపాలే నటర !
అకాశమేమూలో

ఆణిగిపోయినరేయి
యేటిసెందురుడల్లె
సాటుసూపులకులికీ...
ఈ రేయినన్నొల్ల నేరవా?రాజా !
ఎన్నెలలసొగసంత యేటిపా లేనటర ! అకాశమోతీరు
అడిలిపోయినరేయి
మాటలెరుగనిపాప...
ఏటిగిలగిల సూసి...
ఈ రేయినన్నొల్ల నేరవా?రాజా !
ఎన్నెలలసొగసంత యేటిపా లేనటర !
ఆకాశమావొరస
ఆవులించినరేయి
◌ుస◌ుసలతోయేటి
పసలతోటినసుట్టి...
ఈ రేయినన్నొల్ల నేరవా?రాజా !
ఎన్నెలలసొగసంత యేటిపా లేనటర !
యెలుతురంతామేసి
యేరునెమ రేసింది
కలవరపునా బతుకు
కలతనిదరయ్యిందీ...
ఈ రేయినన్నొల్ల నేరవా?రాజా !
ఎన్నెలలసొగసంత యేటిపా లేనటర !
ఒక్కతెనునా కేల
ఓపజాలనిసుకము !
ఈ రేయినన్నొల్ల నేరవా?రాజా !
ఎన్నెలలసొగసంత యేటిపా లేనటర !

తబ్బిబ్బు

రవలవెలుగుల గంగ రమ్మందిరా....
యెంకి
శివమెత్తితానాలు చేసిందిరా!
సిరులలోముత్యాలు
సరులచెల్లాటతో
సిరిసిరిమువ్వలా
చిందులాగంతులా

రవలవెలుగుల గంగ రమ్మందిరా....
యెంకి
శివమెత్తితానాలు చేసిందిరా!
సికలోనసికకలిసి
మొకముమొకమూ కలిపి
వెలుగుదేవతకు చ
క్కిలిగింతలెట్టింది!
రవలవెలుగుల గంగ రమ్మందిరా....
యెంకి
శివమెత్తితానాలు చేసిందిరా!
నీలలోమునిగింది
తేలిందివెలుగుతో...
మబ్బుసెందురుడల్లె
మనిసిలోమనసల్లె !
రవలవెలుగుల గంగ రమ్మందిరా....
యెంకి
శివమెత్తితానాలు చేసిందిరా!
కాశీదేవుని యెదుట
గరవాననిలిసింది...
తలతడుముకొని తానె
తబ్బిబులైనాడు !
రవలవెలుగుల గంగ రమ్మందిరా....
యెంకి
శివమెత్తితానాలు చేసిందిరా!

## 1.కాశీ రాణి

నామాటతెలుపవే నా రాజుతోటీ
మామనసులను కలుపుమా కాశీరాణీ !
నాకళ్లలో చూడు
ఏ కాడొతలవుంచు
తలపచటవలపిచట
తగునటమ్మాతనకు ? నా మాట.. .
వనమంతవొటిగా
దినమంతతిరుగునే
తననీడ సాటైన

సనువులేదే నాకు ! నా మాట.. .
కలిసలిసియిలు సేరి
అడగనీడేబాధ
మనసునైనాపాద
మంటనీడేనన్ను నా మాట.. .
నవనీతమేరాజు
అనలీలపని నీకు
వలపుమాతల కెంత
శిలలైనకరుగునే ! నా మాట. . .

## మాటకోటలు

ఆటపాటలలోనె మరచినావా,రాజ !
మాటకోటలలోనె మసలు మన్నావా!
వరసదీపాలుంచి
సరసనేనిన్నుంచి
ఆ కాంతినీకళ్ళ
గనిమొక్కు కొను నన్నెఆట. . .
నెలవంకపలకలో
నీరూపె గీతురా
తలవంచి సెలయేట
ఆ రూపెసూతురా ! ఆట. . .
కలలోననీవూ నా
కంటికవుపడకున్న
మెలకువయ్యేదాక
కలవరించేను(గిలగిలాడే నన్ను!) ఆట. . .
కందుటెరుగనిమనసు
గాయమైపోయెరా
నీకెచేటని కంట
నీరురానీనురా ! ఆట. . .

## సంద్రం

యింతేనటేసంద్ర మెంతో యనుకొంటి
మనకూసూడీడుకూ మద్దెనుందేనా!
నానీతి నాజాతి

నావారె పోనాడ
మరిగినా మనసు సా
గరమాయెనన్నారు ఇంతే . . .
నారాజె నాకాసి
వేరుసూపులు సూడ
కడలివలె నా గుండె
కలతబడెనన్నారు ఇంతే . . .
సత్తెమెరిగిన పాప
పొత్తిళ్ళలోదాగి
కన్నీరుమున్నీరు
కరగిస్తిమన్నారు ఇంతే . . .
అంచుదరి లేదంటె
అమృతముంటాదంటె
దేముడంతుంటాదొ
ఏమొయనుకొన్నాను ఇంతే. . .

## కుచ్చితాలు

ఎంకిపులకల కలల
కెడ◌ియగోరి
అడుగడుగునిలిచేను
ఆలసించేను

పెద◌సివురాకులను
కదిలింపగోరి
అడిగిందెఅడిగేను
ఆలకించేను

ఎంకికళ్లను జారు
జంకుకనగోరి
పయనాలునటియించి
బయలుదేరేను

## కో.కో. కో

కొండతిరిగీ
కోనతిరిగీ
చీరచెరుగున

కూరిచితిరా
గరికపూలాకంఠమాలా !

అవునడిగీ
అడి◌నడిచీ
పూలగిన్నెల
గుమ్మపాలు కొమ్మ తేనె!

చాయవన్నెలా
లోయబయలా
పచ్చికమెత్తలా
పానుపుపైన
'కోకో'యందు 'కో' యనరా

## యెంకిరాణి

పూలబూరను వేడి
గాలితోనింపి
తేనెగొంతున ◌ంటి
తీరైనపాట

గాలిలోయెగరేసి
నీలచుక్కలను
రమ్మంటిచేతిలో
రాలెరతనాలు

పూలతోయెంకిన
పూజింపజోతి
యెంకినిలువున మెరిసె
యెవ్వరోరాణి

## నేను- తాను

తనువంతనా రాజు తపసెయని- నేను
మనసులోయెంకితో మంతనము- తాను
బతుకంతనా రాజు పాటెయని- నేను
పాటలోయెంకిలో పల్లదము- తాను

నిదురంతనా రాజు నీడెయని- నేను
కలలోనియెంకితో కిలకిలలు- తాను
జగమంతనా రాజు సొగసెయని - నేను
అద్దమునయెంకితో నిద్దెములు- తాను

## కలపోత

ఏ తపమునే జేయవలెనో
యెంకితో
ఎటులనే నేక మవగలనో
శిశువులోమా జంట
చిన్నెలున్నా యంట
బాలలేమనకన్న
మేలులేయంటాది ఏ తపము. . .
తనరూపెనా మేన
తళుకుమన్నా దంట
నిలపజాలని సిరులు
నీకెతగునంటాది ఏ తపము. . .
నాకంట కననీదు
నాకంఠ మననీదు
తనులేనికలయేల
కనినే మనగరాదు ఏ తపము. . .
తలపోసిమా కళలు
కలబోయవలెనంట
గౌరీశులకెబాగ
గరవభంగము కాగ ఏ తపము. . .

## నాగరీకాలు

నాపేరె నా రాజు జపమన్నఅపవాదు ....
యీపూటకదే కాదు యెప్పటికీపోదు, నా పేరె
వరసవారెవరైన
తరచితరచడిగినా
తప్పించునా పేరు
తలపడే,తలపడే నా పేరె. ..
ఏకాంతమునైన

‘యెంకి’యని పిలువడే,
చెప్పన్నిపేర్లెట్టు
చెప్పుకుంటెరట్టు నా పేరె. . .
పక్షి పేరొకమారు
యీనాగరీకాలు
పాటలోతన పరువె
బతుకులోబరువటె ! నా పేరె.. .

అడ్డగింపు

యిప్పుడెటులుంటివోచెప్పుకోవోయీ !. . .
‘చిన్నివన్నెలరామ. .. ’ చెప్పనీవేమో ?
.......... .....
యీగొంతు పలికేది యెవరిపదమోయీ ?
‘వొంకవొరపులు లేని’ ......జంకు నీ కేలే ?
.......... .....
వనములోచక్కదనమెవరిదోయీ?
‘పొంకాలపోకిళ్ళు’ పోకెనువుగాదె !

పూలయుద్ధము

నాయాస రగిలింప
సాయమగయెంకి
పూలదనచెక్కిళ్ళు
మేలుకొలిపేను . . .
.......... .....
చాధనా యెద నింప
సాధనగాయెంకి
పెదంజిగజిగ పూల
పదునుపరిచేను
.......... .....
ంసిగించినన్నొంప
నీలుగాయెంకి
పూలలోరాచకా
ర్యాలుసలిపేను ....
.......... .....
కోపాలనా కోట
కూలుపగయెంకి

పూలరంగములోన
కాలుదువ్వేను. . .

## పౌరుషము

ఏ వూరొనే బోవ ఎంకె దొర యింట.....
నావేసమున యెంకినటియించు నంట!
చెట్టులత నాలాగు
చిత్తగించుటసాగు....
ఒకతీగె తలపాగ
ఒకతెసిగదిగలాగ ఏ వూరొ. . .
ఆవులనునావలె
అదలించుకోవలెను
గలగలలు◌లుబొమలు
తెలిసికలబడాలు ! ఏ వూరొ.. .
పసిబాలుసనుదోలి
కసరు◌సరుల నేలు.....
పాలగనికోపాల
బాలపకపక లాడ ! ఏ వూరొ. . .
యీా◌ంత యీా లోన
ఆ వంకనేగన్న
నేరమంతానాదె
పౌరుషమునా ◌ిదె ఏ వూరొ. . .

## వనదే◌

మనకేలయడబాటు
లనుచునా యెంకి
వనదే◌కనబోయి
వరమందెరేయి
.......... .....
◌డిచిందినన్నింట
నడిచిందిఆడినంత
అడుగడుసు కనులెత్తి
ఆకసవుతల మొత్తి.....మనకేల. . .
.......... .....
తొలినాటిమా కతలు
తలపోతలోయేమో
పళ్ళెరములోపళ్ళు
తుళ్ళింతపడెనట మనకేల.. .

.......... .....
అచటచటమా నటన
ఆనాలుకాబోలు
కంఠహారపువేయి
కళ్ళూ్ళసుడివడెనంటమనకేల. . .
.......... .....
ఆ లోయలా యేరు
లాలోకమే వేరు
సిగనగను◌ున్నంత
దిగిదిగులు పడెనంటమనకేల. . .
.......... .....
వనదే◌ితోగుడిని
మనినాయెనే లేదో-
యింతలోయింటిలో
యెటుచూసినా యెంకే ! మనకేల.. .

ఏకాంతాలు

'యీసందె కీయంద మెవ్వరిడిరోయీ?'
'ఆకాశమునం◌ల్లు అంకాన యెంకి!'
.......... .....
'రేయిముచ్చటలచెలరేగి రెవరోయి?'
'నెలవంకదరి చుక్క, చిలిపినా పక్క !'
.......... .....
'పగలురేలెడబాటెరగరెవ్వరోయీ ?'
'శంకరుడుసతియచట, యింకెవ్వరిచట!'

15.సరాగాలు

పూవునేనైతే ?
నే
నీవలపునౌదు !
పూనిన్నైజగమంత
ధ్యానింపజేతు !

నేనుకోయిలనై తె ?
నీరాగమౌదు !

దిశలహోనిన్నె
కీర్తింపగాజేతు !

రాయినేనై తె ?
నీ
ప్రాణమ్మునౌదు!
ముజ్జగమురానిన్నే
మొక్కగాజేతు !

నీవునేనై తె ?
నినునీలోనె కందు !
నేనునేనుగ నుంటె?
నీలోనెయందు !

రాకపోకలు

కలపూలసరులచట
కలవేమెయంచు
కలతెలి◌ గని తోట
గాలించుయెంకీ

కలజాడలీ మేన
నిలచెనోయంచు
అద్దానయేమేమో
దిద్దుకొనుయెంకి

కలలోనికతలన్ని
కనబడునొయంచు
కల◌ఙుగురులకన్న
నులుకునా యెంకీ

కనిపెట్టినే సరిగ
కలచెప్పుకొనగ
కలకలిమె స త్తెమని
కులుకునా యెంకి

రాకపోకలు

ఏ లోకమోపోకఎటకో నా రాక
యితరులెవ్వరి కెరుక యెంకికేగాక!
చేలసాటున నేను
చెట్లచాటున తాను
పాటజగమున రేపు !
పాటుయుగమున బాపు ఏలోకమో. . .
మోటనడుపుట నేను
తోటతడుపుట తాను
మనిషినేయని వగతు
మాకునైపోవలతు ఏ లోకమో.. .
చేనులోనేనిదర
తానువెలుగుచు యెదర
స్వప్నలోకముదించు
స్వర్గమునుస్వారించు ఏ లోకమో. . .

నటీనటులు

'ఎంకి'నా పేరితని
కే◌ులేదట ◌ిని
'నెవరెరుగరంటా!'
'నామకానామకుల నటనెనే డంతా'
'యుగయుగమురొకరొకరి '
తగిలినామట,చేయి
◌ుగిలినామంటా!
'పగలురేయటు సుంతపట్టుపడకుండ'
'వాలి,కౌగిలి సుకము'.....
'నేలినామట చూపు
కలిపినామంటా!'
'ఆకసముభూ◌ు యటు లంటుకోకుండ'
'ఒక్క టైసరసాల'
చొక్కినామట◌ుంటి
'కెక్కినామంటా !'
'బింబప్రతిబింబమటు◌ిడి ◌డకుండ'
'ఇంతయెంకితో నటన
యెవ్వరోరితోనటయాత
డెవ్వరోనట,యెంకి

రవ్వపాలంటా !'
'ప్రకృతిసుందరిజంట వరసకెటులంట !'

## ఎంకికళ

ఇంకనను పిలిచేర?యింత తలిచేర?
యెంకికేగాక నా కిట వూరా - పేరా ?
నెఁలెపరుగని యరుగు
నేలచూపుల దిరుగు
యెన్నోలయల నటించుఇంక. . .
నాగోనెనన్ను నా
నాగతుల నలయించు
యెంకికడ యిల్లాలు
యెంకిచెయ్యానాలుఇంక. . .
నేనాటు పూలంటె
నేనంటితేఅంటు .....
యెంకితోసరాగాలు
ఏకసనుమానాలు ఇంక. . .
ఏదినే పాడినా
ఎంకిపాటెయ నేరు
ఏ పదములోనైన
ఎంకికళనె కనేరు ఇంక. . .

## ఎంకికల

నిన్ననా కలలోన ఁన్నావుకాదా
వున్నదున్నట్టుతెలుపు ఒట్టునా ఁద !
బంగారురెక్కల
పక్షిమనుషులు నన్ను
పైనుంచి కని దిగుచు
ప్రశ్నచేసిరి నిన్ను నిన్న.. .
వెలుగుచిలెకెడు నోట
ఁంతగొలిపెడు మాట
పాడియాడినమురుపు
పదపదముచిత్తరువు నిన్న.. .
ఏళ్ళకొండల గుళ్ల

నెరిగిప్పై గని యనిరి.....
'ఎంకీదెదొఏదో లోక
మెపుడుఎమొ ఏమోగాక' నిన్న. . .
కలనాదేకద యన్న
గర్వానంనపుడు
కలదూర మెరుగ రె
క్కలనీవు నీ ంపుడు నిన్న.. .

## పూలసేవ

పోనులేనేనింక పూలచాయలకు
పూలసేవయె ప్రొవలిడెమాకుపోనులే. . .
గోపూజపూలునే
కోయగాతడవాయె.....
పువ్వుపువ్వు నడుమ నేనె
కవులకెరనవుదనట! పోనులే. . .
తనుదలచి పూలెనా
తలనుంచతప్పాయె.....
తనకంటెపూలె నా
తలనేలుశ్రీలంట ! పోనులే.. .
యీామేనిపూతావె
యెడమూమా కిడనాయె.....
యనితెర వనలక్ష్మి
దాచుకొన్నానంట! పోనులే. . .
మనసుతెలియని వేళ
మంచియేచెడుగాయె !
యీాపూసరులుల సిరులు
యెంకికవసరమటే ? పోనులే.. .

## నీటిచిత్రాలు

కొంటెపటముల ంలగొనిరాసె నేడు
కోనేటకిరణాలకుంచె రేరేడు?
పరువమగుజతంలు
పరుగులిడురతనాలు
ఎదురుసన్నాహాలు
బెదురుబెదురు సుఖాలుకొంటె. . .
సరికిసరిబేరాలు
ఆరకంటసరసాలు

అలలగనిబింబాలు
పలటిలు,పాశాలు కొంటె. . .
నిలువబోయికలువ సం
కెలలుదగిలిన కాళ్ళు
వలయాలుపయనాలు
కళలువెలసినఁలు కొంటె.. .
ఎంకికిడి బహుమతులు
యీనీటి చిత్రాలు.....
అలసిమునిగెడు ఁలు
ఆకాశమునదేలు ! కొంటె. . .
బొమ్మవైఖరి కులికి
కొమ్మమాటిడికంటి ! కొంటె. . .

## అణకువ

ఎంతెంతదూరాన ఎందరిలో నేనున్నా
ఎందరిలోనేనున్న.....
సూటిగానా వెనక చూసె నా యెంకి
చురికినే తన వైపు తిరగవలసిందే!

ఏటవలనేబోయి
యిల్లుచేరని రేయి.....
ఏటదీపము పళ్ల నిడినదాయెంకి
వెలుగులోనే నచట మొలపవలసినదే!

కథనడుమమా జోడు
నిదురదోగిన నాడు
కథకొనతళుకుగోరి కలగనె న యెంకి
కలనునేజోరి కథలు తెలుపవలసినదే!

## ముసిముసులు

యెంకిజలకపుపలుకు లెచటనిడుకొందు ?
ఎంతదాచిన చెఱుకులెరుగు నిందరు
మడుగునజలకమాడ
మానీడ లలలపై
గోరంతమా నటన
కొండంతజేసెనట ! ఎంకి జలకపు.. .

నీలపైమా రహ
స్యాలగొనితీరతీ
రాలపరుగిడి మమ్ము,
గాలెయుగతాళియట! ఎంకి జలకపు. . .
మెరుపుమేఘుల◌ంచు
సరసులనుమముగాంచి
ఆకసమెవులికిమడు
గడుగునపడినదంట ! ఎంకిజలకపు. . .
రతనాలవేదికను
రవలచాందిని కింద
ముత్తెపుతలంబ్రాలు
ముసిముసులపెళ్ళంట ! ఎంకి జలకపు.. .

దీపసుందరి

దీపసుందరితోటి సాపత్యమానాకు
దీపసుకుమారి దరిదాపు చనగలనా!
రంగుకోకధరించి
రాజురాక తపించు
నీడలనుతెలి◌ ◌డ
నాడికననుంకించు ! దీపసుందరి.. .
రెప్పవాల్చక ◌ంట
లెక్కించుచుక్కలను
అలికిడికివులిలిపడు
నలుదెసల◌రగబడు ! దీపసుందరి.. .
నిలువెంతచె◌ జేసి
పిలుపు◌న నోరగిలు
కటిబిగించునుశిరసు
కానిలెమ్మని ◌సురు ! దీపసుందరి.. .
కెవ్వుమనికిందబడు
నవ్వునాలుక సాచు.....
'రాజా'యనుచు నెరిగి
'రారా ' యనుచు కునుకు! దీపసుందరి. . .
వేదనసుఖానమను
వెలుగుచుశుభాన చను! దీపసుందరి. . .

## జాలి

రాలు రేలును పూలె జాలినొలికెడురా ?
వేలు సేనీ కంటె చాల సులభుడురా!
నాయలికిడి◌ని
రేయికొ◌ండల నడల
శిఖరశిఖరమ్ముల్నీ
ముఖమెచూపునురా ! రాలు రేలును.. .
ఒక్కనెనెమల్లగని
చుక్కలమెయిళ్ళగొని
నీకళ్ళ నీ నిలువె
నింగిరాయనురా ? రాలు రేలును.. .
పూలతలెనా వెతల
పోలిచిమెలికెలారి
వొళ్లురుఝుల్లున నిన్నె
కళ్లగట్టునురా ! రాలు రేలును.. .
ఏ◌ుయడుగకెగుడిని
సా◌ుకడనే నిలిచి
హరతీయగవెలిగె
మూర్తినీదేరా ! రాలు రేలును.. .
వుసురులపసలు చెల్లి
ఒంటినైయుంటగని ! రాలు రేలును.. .

## మరపు

ఏటికోయిమన చెలి◌ు- నీట చిత్తరువులకలి◌ు ?
కలయెతెలుపు మనమనసుల కలయికనిజానిజాల !
అలకనలసి నేను కునుక
తెలి◌నినను నీవు చెనక.....
కనకెనీ సరగాసరణి
కలరెక్కల పరతుది ◌ని! ఏటికోయి. . .
కనులుకునుక బొమలు కులుకు
ననినను తనివారక నెదు.....
యెరుగక◌ంత కలలోనా
మరుగుమరులు తిరుగు తెరలు! ఏటికోయి. . .
నీయెద పూయలలీ యెడ
పోయెదకల పలుపోకల.....
కలలోకలగందు నొకట
దిలి◌నిదురలచటనచట ! ఏటికోయి.. .

యీనందనము నినునను
ఆనందసుఖమున మరతు!
కలలోనను చూతువేమొ
కత్తికెరను జేతువేమో! ఏటికోయి. . .

జయభేరి

కలలీనువనమె వెల- తెలతేలనోయీ ?
వనలక్ష్మికనగాచు - కొను దినములేమో !

వుండుండిపూలటుల - వులికెనెమోయి ?
కడుపులోపాప చ - క్కలిగింతలేమో!

చిలుకపావురములటు -చిందు లేలోయీ?
ఆప్తుపుత్రుని రాక కాత్రమోయేమో !

వురుములుమెరుపులాయె - దరికిరావోయీ ?
జయభేరితోవెలుగె దయ సేయనేమో !

శివశివా

తని ీరలేదే ఆ తరుణమాగిపోదే !
కార్తీకదీపాల గంగ కలలెకందునే పదే పదే!
తలకిందుతపమున కాశి
నిలిచెగంగనను నీ పగ !
శంకరుడేయెరుగడింత
సావాసమ్మునీ పగ ! తని . . .
నీలనుమన వేలు వేలు
కీలింపగవెదకు సుకము !
నను తాకిన ఆలయె నిన్ను
పెనంగొననీ పులక తళుకుతని . . .
ఉదయమెనా దోయిలి నీ
వుదకధారలుంచు రక్తి
బిందుబిందు కోటి
సూర్యబింబములొలికించు శ ! తని.. .

బరిణె

కలవారిగనిఅలంకారాలు గొనుట
పులిబోలదలిచివాతలనింపు కొనుటె!

ఘనులుతమ సకియలను
మణులలోకై సేయ
ఆకులలములెయెంకి
కాయెనా యిడుసరులు ! కలవారి.. .
ఆకులకులపునరులె
వేకనులలోకదిలె
మెప్పునమెరిసె కనులు
నిప్పులగురిసె మణులు ! కలవారి.. .
పనితనముగసఖులు
పసలేదనక ఘనులు
పలువాయిసమరాల
నలిగెనాకుల సరులె ! కలవారి.. .
వెలవోనిమా నరులు
స్వంతమటు దాచేనొక
వలపుపలుకుల బరిణె! కలవారి. . .
ననుగూడ నటెదాచు
మనిపోగిలె నా యెంకి !కలవారి. . .

## యెంకితనము

ఆ చిత్రముకుమెరుగు నీ చక్కదనమే!
యీచిత్తమునకువెలుగు నీ యెంకి తనమే!
కొమ్మనొకచేయూని
గోవునొకచేయూని
వేళ్ళుకదిపితివా, నె
మళ్లజతదిగి యాడ ! ఆ చిత్ర.. .
చిలుక,పావురము, నీ
చేవ్రాలచెంపగొని.....
అంతననుగని, ంత,
వంత,ు మువురెరుగ ! ఆ చిత్ర.. .
కోడె,పసిలేడి, నడి
కోననిను పసిగట్టి
‘నేను,నే ’ నని యురికి
నినుతాకి కనుమూయ ! ఆ చిత్ర.. .
యేటకనుచాటొసగ
తోటనీడల తెరలు.....

నాటివెన్నెలవాన
నా,ని, - మరువ నీవ ! ఆ చిత్ర.. .

## చిలుకపలుకు

ఎకసకెమెవరికి తెలుసు?
ఎంకిచిలుకమనసు గడుసు, ఎకసకె. ..
'పేరంటముపిలిచి తోట
చూరండుతె'యని నేనన.....
చిలుకనువురికొలిపి నన్ను
'బలిరాజా!' యనిపించిన ఎకసకె.. .
గాయపడినలేగకు నే
సాయండకె సాగిపోవ.....
చిలుకనువుసిగొలిపి నన్ను
'శిబిరాజా'యనిపించిన ఎకసకె. ..
కలలోతన సెలవు లేకె
కానలబడిపోతినేమో.....
మెలకువగనిచిలుక పిలిచి
'నలరాజా'యనిపించిన ఎకసకె. ..
పూలనుగద్దియ నమరించి
పూలకిరీటము కూరిచి
'రాజా'యని తానె కోరు
'రాణీ'తన మనుకొంటిని! ఎకసకె. . .
ఎగతాళియుఎంతో సొగసు
ఎంకిచిలుక మునుసెమనసు ! ఎకసకె. . .

## చెర

కరములుసిరులు పరుల కారింపవా?
ఎంకి
కనులెత్తినా రాజు గతు లెరుగునా!
'నారాజుకగుశయ్య
రేరాజు చేరె' నని
శయ్యసదురును యెంకి !
చంద్రుగనికనులార్చు ! కరములసిరులు. . . .
పానుపునమా జోటి
పవళింపుభాంచు

వెచ్చవెచ్చని పొన్ను
వేంధుల లాలించు? కరముల సిరులు. . ..
తననువెన్నెల సోక
తప్పువలె కోపించు
'రాజుపనగను రాజు
రాడ?'యని తల యూచు! కరముల సిరులు. . ..
నేరాకతనుతరల
నారాక గని మరలు
కళ్లలోనిచందురుని
కైదుగునినిదురించు ! కరములసిరులు. . . .
దూరాలదొర, పైని గారాల రాజుకీ
కరములుసిరులు పరుల గారింపనా
ఎంకి
కనులెత్తినా రాజె గతులెరుగునా?
రేవెలుగు

ఎవరైనయెప్పుడైన యేవాడనైన
యింతజాలిగనేర యెంకి చిత్రాలు?
మెయిలుజొరె చంద్రుడని
భయపుంష నా యెంకి
పూసజ్జె నా సజ్జ
పోగుపడ - ఆరటము ! ఎవరైనయెప్పుడైన. . .
మబ్బువెలువడు చంద
మామగని,తన చీర
చెరగుమాటిడి నన్ను
జీరుసిగ్గరితనము ! ఎవరైనయెప్పుడైన. . .
'కళ్లములుకులు దించె
కంఠపాఠము లేసె
కిరణాలునువులేని
'తరియనెను - ఆకులము! ఎవరైన యెప్పుడైన.. .
'దృష్టి'తొలగగ తనను
తిలకముగనే గొనిన
నెలవంకనా రాజు
తులయెయను అతిశయము! ఎవరైన యెప్పుడైన.. .
రేవెలుగు గీ వెలుగు
నావెనుకె యను మతము! ఎవరైన యెప్పుడైన.. .

## ఉయ్యాల

ఎంకివుగెను కొమ్మ వుయ్యాల! చంద్ర
వంకవూగెను బొమ్మ వుయ్యాలా!
ఏటిపైకొమ్మ నూ
యెలయెంకి అమరించె
నీటిబొమ్మ వుయాల
నెలవంకవెలయించె ఎంకి. . .
ఎంకివన్నెల చీర
నెగిరెవెన్నెల పూలు
ఎండుటాకులగొలుసు
వెండితీగెలు చేరె ! ఎంకి.. .
సిగపూలు, ముంగురులు
చిరుమువలమొలనూలు !
ఒకచేసదరుకొనుచు
ఒయ్యారమేవూగె ! ఎంకి. . .
తీగలనడుమ నూగై
దీపమై,తిలకమై,
దీరమై...ఎంకికి... కి
దీటమై,నెలవంక ?
మున్నీటియాజోడె
ఆ నాటికీనాడు ! ఎంకి. . .

## తపస్సు

‘సాగరునిసల్లాపమా అల
చందురునియుల్లాసమా సిక
తాతలాల◌లాసమా
ఆ పగిదిబంధించు నీ కనుపాపనెయ్యది తాపసీ ?
కలదునా పాలకుని కంటను
కడలి,కలదీ చందమామయు
అలలతలపై నాట్యమాడుదు
రచటదంపతులెవ్వరో?
ఆటకలరును సాగరుండును
అలలనసుకూలము నడుపుము
దంపతులునింపుదు రతని రత
నంపుకాంతుల కాన్కలన్

బాలభక్తులవలె,నిలింపుల
లీల,శంపాలతికయన,గో
పాలుదరహాసాంచలమువలె
నటనసలిపిరి చిటుకలో!
ఆటలాడెనునా సురూపమె
కోటిగుణితంబయ్యెతృటిలో....
పాలకుడుతనుమరిచి పరవశులిల
కనుమూయగన్ !
సాగరునివుల్లాసమేలా
చందురునియుల్లాసమేలా
సైకతంపు◌లాసమేలా
లోక◌ుకనేలా?